# జై బీఆర్‌ఎస్

## ఊరూరా గులాబీ గుబాళింపు

- మంత్రి, ఎమ్మెల్యేల సమక్షంలో కొనసాగుతున్న వలసలు
- ప్రగతి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు
- తిరుగులేని శక్తిగా అవతరిస్తున్న గులాబీ పార్టీ
- అయోమయంలో ప్రతిపక్షాలు



మాదాసికుర్వ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మె సంతోష్‌కు గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న యువనాయకుడు మురళీయాదవ్

## బీఆర్‌ఎస్‌తోనే సుపరిపాలన

- గులాబీ గూటికి చేరిన మాదాసికుర్వ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మె సంతోష్
- స్వతంత్ర అభ్యర్థులుగా వేసిన నామినేషన్లను ఉపసంహరించుకొని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు మద్దతు తెలిపిన పలువురు నాయకులు

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 15 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందుతున్నదని కేశంపేట ఎంపీపీ వై.రవీందర్‌యాదవ్, బీఆర్‌ఎస్ యువనాయకుడు వై.మురళీయాదవ్ అన్నారు. షాద్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా మాదాసికుర్వ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు ఎమ్మె సంతోష్ నామినేషన్ వేశారు. అయితే సంతోష్ బుధవారం తన నామినేషన్‌ను ఉపసంహరించుకుని బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు సంతోష్‌కు బీఆర్‌ఎస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎంతో మంది యువకులు, ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరికలతో నయా జోష్ నెలకొందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి గడపకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే కృషితోనే షాద్‌నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధిని సాధించిందని, అంజన్న గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తామని ఈ సందర్భంగా పార్టీలో చేరిన ఎమ్మె సంతోష్, మాదాసికుర్వ నాయకుడు జగన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామకృష్ణ, నాయకులు మన్నె నారాయణ, కడెంపల్లి శ్రీనివాస్, అశోక్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

**మా మద్దతు ఎమ్మెల్యే అంజయ్యకే..**

షాద్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో తన మద్దతు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు తెలుపుతున్నానని టీడీపీ సీనియర్ నాయకుడు మఠం శశిధర్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆయన తన నామినేషన్‌ను ఉపసంహరించుకుని ఎమ్మెల్యేకు మద్దతు తెలుపుతున్నట్లు బుధవారం తెలిపారు. అంజన్న గెలుపు కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. షాద్‌నగర్ మరింత అభివృద్ధిని సాధించాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అలాగే మరో స్వతంత్ర అభ్యర్థి శ్రీరంగపూర్ సత్యనారాయణరెడ్డి తన నామినేషన్‌ను ఉపసంహరించుకుని బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపారు. బీఆర్‌ఎస్‌కు పలువురు నాయకులు మద్దతు తెలుపడంతో బీఆర్‌ఎస్ గెలుపునకు ఎదురులేదని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేకు మద్దతు తెలిపిన మఠం శశిధర్‌ను నాయకులు శాలువాతో సన్మానించారు. నామినేషన్ ఉపసంహరణలలో కీలక పాత్ర పోషించిన వీర్లపల్లి సంగయ్యగౌడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, ఎంపీటీసీ రామకృష్ణ, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, నాయకులు మన్నె నారాయణ, కడెంపల్లి శ్రీనివాస్, రంజినీకాంత్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

### మంత్రి సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం, నవంబర్ 15 : బీఆర్‌ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్నదని, రోజు రోజుకూ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 15 మంది నాయకులు వార్డు సభ్యుడు వీరబాబు ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు.



మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మహేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు

పార్టీలో చేరిన వారిలో కల్లెం వంశీ, భరత్ నాయక్, శ్రీకాంత్ గౌడ్, హరీశ్, గనీ, హన్మంతు, మహేశ్, శ్రీకాంత్ పటేల్ ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మినాజ్‌పటేల్, మునగపాటి నవీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణయాదవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్‌పేటలో కారుజోరు

### గులాబీ గూటికి 80 మంది యువకులు



ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన ఎనికేపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు

బొంరాస్‌పేట, నవంబర్ 15 : బొంరాస్‌పేట మండలంలో కారు జోరు కొనసాగుతున్నది. ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ చేరికలతో బీఆర్‌ఎస్ బలోపేతమవుతున్నది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్షాలకు చెందిన కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారు. మండలంలోని ఎనికేపల్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్, రాజు, అంజిలప్ప, శ్రీకాంత్, శివకుమార్, రమేశ్, బాల్‌రాజ్, శ్రీనివాస్, సంజుకుమార్, నవీన్, ప్రవీణ్, వీరేశం, వినోద్, భరత్, మల్లేశం, నందీశ్వర్ తదితరులు 80 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్‌ఎప్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కోట్ల యాదగిరి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక జడ్పీ సమావేశం వాయిదా

వికారాబాద్, నవంబర్ 15 : వికారాబాద్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం స్థానిక డీపీఆర్‌సీ భవనంలో జడ్పీ చైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు వేచి చూసినా సమావేశానికి ప్రజా ప్రతినిధులు రాకపోవడంతో, కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు జడ్పీ చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో జానకీరెడ్డి, డిప్యూటీ సీఈవో సుభాషిణి, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, ఎంపీపీ చంద్రకళ, డీటీడీవో కోఠాజీ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

## మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి

### తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు, నవంబర్ 15 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను చూసి మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. తాండూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయ్యద్ బషరత్‌తో పాటు 200 మంది అనుచరులు బుధవారం రాత్రి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై.. బంగారు తెలంగాణ సాధనకు కృషి చేసేందుకు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. మైనార్టీలందరూ బీఆర్‌ఎస్‌వైపే ఉన్నారని తెలిపారు. ముందెన్నడూ లేని విధంగా రోహిత్‌రెడ్డి తాండూరులో అభివృద్ధి చేయడంతోనే తాము బీఆర్‌ఎస్‌లోకి చేరినట్లు వెల్లడించారు. ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రోహిత్‌రెడ్డి గెలుపునకు గులాబీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని కోరారు.



ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులకు గజమాలతో సన్మానం చేస్తున్న అభిమానులు